# నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని ఏపీ మునిసిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి దశల వారి ఆందోళన కార్యక్రమాలు పిలుపులో భాగంగా సోమవారం జంగారెడ్డిగూడెం మున్సిపల్ కార్యాలయం ఎదుట కార్మికులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున 3వ తేదీ కలెక్టరేట్ వద్ద జరిగవలసిన ధర్నా కార్యక్రమాని , 6వ తేదీన విజయవాడలో జరగవలసిన ధర్నా కార్యక్రమం వాయిదా పడినట్లు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కూనపాముల విగ్నేష్ తెలిపారు. ఎన్నికల కోడ్ ఉన్న ఆయా మునిసిపల్ కార్యాలయాలు వద్ద నల్ల బ్యాడ్జి ధరించి నిరసన చేయాలని ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకు ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పురపాలక సంఘం కార్యాలయం వద్ద జిల్లా అధ్యక్షులు కూనపాముల విఘ్నేష్ ఆధ్వర్యంలో మునిసిపల్




పారిశుధ్య మరియు ఇంజినీరింగ్ కార్మికులు నల్ల బ్యాడ్జ్ లు ధరించి నిరసన తెలియజేసారు. ఈ కార్యక్రమం లో పారిశుధ్య విభాగం సెక్రటరీ బొక్క శ్రీనివాస్ రావు ఇంజినీరింగ్ విభాగం అధ్యక్షులు కంతేటి వెంకటరావు, సెక్రటరీ నిమ్మల సుబ్బారావు, దోసూరి నాగరాజు,అయినాల ముత్యాలరావు, అప్పలస్వామి, బాలు కొత్తూరి నాగేశ్వరావు, ఏమిలేశ్వరరావు, కొత్తూరి శ్రీను కార్మికులు పాల్గొన్నారు.

# బిఏ హ్యూమన్ లఘుచిత్రం జాతీయ పురస్కారం

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: నవీన్ లొట్ల రూపొందించిన బి ఏ హ్యూమన్ లఘుచిత్రం జాతీయ ప్రత్యేక ప్రశంసా పురస్కారానికి ఎంపిక మానవ హక్కులపై సమాజాన్ని చైతన్య పరుస్తూ జాతీయ మానవ హక్కుల సంఘం 2015 నుండి లఘు చిత్ర పోటీలను నిర్వహిస్తున్న క్రమంలో 2024 సంవత్సరంలో 303 లఘుచిత్రాలు ఏంట్రీగా నిలిచి పోటీపడగా ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన ఔత్సాహిక దర్శకుడు నవీన్ లొట్ల స్వీయ రచన, దర్శకత్వం, ఎడిటింగ్ నిర్మాతగా గృహహింస,మహిళలపై దాడులు, ఆడబిడ్డలను అనాథలుగా వదిలేయడం,సమాజ జోక్యం ఇతివృత్తంగా రూపొందించిన బి ఏ హ్యూమన్ లఘుచిత్రం 'సర్టిఫికెట్ అఫ్ స్పెషల్ మెన్షన్' గా ఢిల్లీ లోని జాతీయ మానవ హక్కుల సంఘం చైర్మన్ జస్టిస్ సి రామసుబ్రహ్మనియణ్ నేత్రుత్వం లోని ఫుల్ కమిషన్ జ్యూరీ పరిశీలించి విజేతగా ఎంపికచేసి ప్రకటించారు. ఈ మేరకు జంగారెడ్డిగూడెంలో నవీన్ లొట్ల సోమవారం ప్రకటన విడుదల చేస్తూ జాతీయ పురస్కారానికి ఎంపికవడం సంతోషాన్ని అందించడంతో పాటు మరింత స్ఫూర్తిని ఇచ్చిందని, తమ తండ్రి ప్రజా కళాకారుడు ఎల్ ఆర్ కృష్ణబాబు జానపదకళతో సమాజంలో మమేకమై సమాజాన్ని జాగృతి పరుస్తూ అనేక వేదికలపై నాలుగు దశాబ్దాలుగా చేస్తున్న కృషి నుండి చిన్ననాటి



నుండి పొందిన ప్రేరణతో నేడు సమాజానికి చేరువైయున్న సాంకేతికతను వేదికగా మలచుకుని తమ వంతు సమాజాన్ని ఆలోచింపచేసే అంశాలతో లఘుచిత్రాలు రూపొందిస్తూ బి ఏ హ్యూమన్ నిర్మించినట్లు, స్థానికులు శైలజ, బాబీ, ఎల్ ఆర్ కృష్ణబాబు, సింధు రాజ్ కుమార్,త్రిపుర, పోతురాజు, వల్లి లఘుచిత్రంలో నటించారని, సాంకేతిక సహకారంలో భాగంగా కెమెరా రాజ్ కిరణ్, డబ్బింగ్ బీజీఎం ఆలీ, డబ్బింగ్ ఆర్టిస్ట్ పర్వీన్ వ్యవహరించారని, పురస్కారంతో పాటు యాభై వేలు నగదు బహుమతిగా ఎన్ హెచ్ ఆర్ సీ అందించనుందని, జాతీయ మానవ హక్కుల సంఘం ఆహ్వానం మేరకు త్వరలో ఢిల్లీలో ఈ పురస్కారాన్ని అందుకోనున్నామని లొట్ల నవీన్ ప్రకటనలో తెలిపారు.

# జనసైనికుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

వేలేరుపాడు, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని తూర్పుమెట్ట గ్రామానికి చెందిన జనసేన నాయకుడు చిచ్చిడి.ప్రసాద్ గత కొద్ది రోజుల క్రితం హార్ట్ ఎటాక్ తో మరణించడం జరిగింది.మండలానికి చెందిన జనసేన అధ్యక్షులు గణేషుల. ఆదినారాయణ ఆధ్వర్యంలో 10000(పదివేల రూపాయలు) ఆర్థిక సహాయం సోమవారం నాడు కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఈ సందర్భంగా గణేషుల ఆదినారాయణ మాట్లాడుతూ ప్రసాద్ హార్ట్ ఎటాక్ తో చిన్న వయస్సులోనే మృతి చెందాడం చాలా బాధాకరం అని అన్నారు. జనసేన పార్టీకి ఎనలేని కృషి చేయడం జరిగింది.నిత్యం గ్రామ సమస్యలు, అభివృద్దే ధ్యేయంగా జనసేన పార్టీలో పని చేసిన వ్యక్తి అని,అలాంటి వ్యక్తి నీ కోల్పోవడం బాధాకరం అని అన్నారు. జనసేన పార్టీ



అతని కుటుంబానికి అండగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మెచినేని.సంజయ్, కొవ్వల.క్రాంతి కుమార్, బొద్దుల. శివరామ్, దేవిరెడ్డి.సుధాకర్, కెచ్చెల. శ్రీనివాస్ రెడ్డి,నాగుపల్లి.వెంకన్న, కమ్మచిచ్చు.కిరణ్,పోట్ల. మోహన్, కొర్రి. కౌశిక్, తదితరుల పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం లబ్ధిదారులకు మంచి సర్వీస్ ఇవ్వాలి
## జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి



భీమవరం మార్చి 3 ప్రభాతవార్త :రేషన్ లబ్ధిదారులకు మెరుగైన సర్వీస్ లను అందజేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి. రాహుల్ కుమార్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.సోమవారం భీమవరం మండలం చినమిరం గ్రామంలో 62 నెంబరు రేషను షాపును జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. షాపులో ఉన్న సరుకులు ప్రకారం స్టాకు రిజిస్టరును, కార్డు దారులకు పంపిణీ చేసే రికార్డులను పరిశీలించారు. ఎండియు వాహనముపై సరుకులు వివరాలు రేట్లు పట్టికను పరిశీలించారు. ఈ సంధర్భంగా పలువురు కార్డుదారులు ఇంటి వద్దకు వెళ్ళి మాట్లాడారు. పంపిణీ తీరుపై ఆరా తీసి, ఏఏ సరుకులు ఎంత మేర ఇస్తున్నారు కార్డులో ఎంతమంది సభ్యుల ఉన్నారు ప్రతి నెల క్రమం తప్పకుండా రేషన్ సరుకులు తీసుకుంటున్నారా అడిగి తెలుసుకున్నారు. ఇచ్చే ధరలు, పంపిణీపై కార్డు దారులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. పంపిణీ విధానంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ షాపులో ఉన్న స్టాకు పంపిణీ చేసిన సరుకులు వివరములు రికార్డును ప్రకారం ఖచ్చితంగా ఉండాలన్నారు. నిరుపేద ప్రజలకు అందించే నిత్యవసర సరుకులు ఏటువంటి పొరపాట్లు జరగకూడదన్నారు. క్రమం తప్పకుండా రేషన్ షాపులు, ఎండియు వాహనం సరుకులు పంపిణీపై పర్యవేక్షణ చేయాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు టి.రాహుల్ కుమార్ రెడ్డి ఆదేశించారు.ఈ సందర్భంలో సివిల్ సప్లై రెవిన్యూ ఇన్స్పెక్టరు ఏ.సురేష్, వీఆర్వో శ్రీనివాసు,సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# మహిళా దినోత్సవ ర్యాలీ భారీగా వుండాలి
## కలెక్టర్ చదలవాడనాగరాణి



భీమవరం మార్చి 3 ప్రభాతవార్త : మార్చి 8న మహిళా దినోత్సవంలో భాగంగా భారీగా ర్యాలీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు మహిళా దినోత్సవ ర్యాలీ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ తమ ఛాంబర్లో వివిధ శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మహిళ పండుగగా పేర్కొనే మహిళా దినోత్సవం రోజున ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల భాగస్వామ్యంతో ప్రకాశం చౌక్ నుండి అల్లూరి సీతారామరాజు విగ్రహం వరకు సుమారు వెయ్యి మంది వివిధ వర్గాల మహిళలు, విద్యార్థినులతో భారీ ర్యాలీ, సాంస్కృతిక కార్యక్రమాలు, విద్యార్థినులచే ప్రత్యేక కార్యక్రమాలు ఏర్పాటుకు సన్నాహక చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ఈ ర్యాలీలో ఐసిడిఎస్, డిఆర్డిఏ, మెప్మా, వ్యవసాయ, వైద్య ఆరోగ్య శాఖల మహిళ సిబ్బంది, వివిధ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విద్యార్థినులు మహిళా దినోత్సవ ర్యాలీలో పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి బి.సుజాత రాణి, డిఆర్డిఏ పిడి ఎంఎస్ఎస్ వేణుగోపాల్, డిఎంహెచ్వో బి.బాను నాయక్, భీమవరం మున్సిపల్ కమిషనర్ కె.రామచంద్రారెడ్డి, ఐసిడిఎస్ నోడల్ అధికారి విజయలక్ష్మి, లైన్స్ ఇంటర్నేషనల్ సిహెచ్ కృష్ణంరాజు, వెస్ట్ బెర్రీ డైరెక్టర్ ఎన్.మహేష్ వర్మ, ప్రముఖ సంఘ సేవకులు కంతేటి వెంకటరాజు, మెప్మా, వ్యవసాయ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చెరుకూరి శ్రీధర్ కుమార్తె వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: స్థానిక దండమూడి ఫంక్షన్ హాల్ లో టిడిపి నాయకులు చెరుకూరి శ్రీధర్ కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొని వధూవరులను దీవించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్. ఆయన వెంట కూటమి నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.



# ఘనంగా ప్రారంభమైన శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు



జీలుగుమిల్లి, మార్చి-03, ప్రభాతవార్త: మండలంలోని దర్భగూడెంలో వేంచేసి ఉన్న శ్రీ భూలక్ష్మి అమ్మవారి 50 వార్షికోత్సవ ఉత్సవాలు (తిరునాళ్లు) సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు జతా వల్లభుల త్రినాధ శర్మ అమ్మవారికి కలశ స్థాపన, అఖండ దీపారాధన నిర్వహించగా, కంటే సీతారాం సంధ్యారాణి దంపతులు, కేతిరెడ్డి రాజకుమారి దంపతులచే ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమణుగు రవికుమార్ హాజరయ్యారు. వీరికి అర్చకులు మంగళ వాయిద్యాలతో, పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం రవికుమార్ శ్రీ భూలక్ష్మి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అంగరంగ వైభవంగా ఉత్సవాలు:-

మండలంలోని దర్భ గూడెంలో వేంచేసియున్న శ్రీ భూలక్ష్మి అమ్మవారి ఉత్సవాలు (తిరునాళ్లు) సోమవారం నుండి ఐదు రోజుల పాటు ఘనంగా జరగనున్నాయి. ఈ ఐదు రోజులపాటు ప్రతిరోజు అమ్మవారికి కుంకుమ పూజలతో పాటు, ప్రతిరోజు రాత్రి వివిధ సాంస్కృతిక, వినోద కార్యక్రమాలు జరగనున్నాయి. వేలాది సంఖ్యలో భక్తులు అమ్మవారికి ముక్కులు చెల్లించుకుంటారు. ఈ కార్యక్రమంలో కేతిరెడ్డి రాఘవరెడ్డి, అంబటి పుల్లారెడ్డి, సురేష్ రెడ్డి, చౌదరి రెడ్డి, అంబటి పుల్లారెడ్డి, కోనేటి హనుమంతరావు, దాసరి సతీష్ రెడ్డి, పైడిమర్ల జగన్ మోహన్ రెడ్డి, శ్యామల ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నీటితో ఆటలా !



వేలేరుపాడు, మార్చి-03, ప్రభాత వార్త : వేలేరుపాడు మండలంలోని రేపాకగొమ్ము పంచాయతీలో ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఎదురుగా మెయిన్ రోడ్డు ప్రక్కనే ఎర్రబోరు గ్రామస్తులకు వస్తున్నటువంటి మంచినీటి పైపులైను లీకేజి అవుతూ ఎక్కువ నీరు వృధాగా పోతూ ఉంది. వేసవికాలం వచ్చి బొట్టు బొట్టు సేకరించి నీటిని ఆదా చేయాల్సినటువంటి ఈ సమయంలో గత రెండు నెలలుగా నీరు వృధాగా పోవటం చూసినా అధికారులు స్పందించకపోవడం విడ్డూరం. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రోజు చాలామంది యువత క్రీడలాడుతూ ఉంటారు. క్రికెట్ ఆడే ప్రదేశంలోనే లీకేజీ జరుగుతూ ఉండటంతో అది చూసిన ప్రజలు " నీటితో ఆటలా"! అంటూన్నారు . క్రీడాకారులు, ప్రజలు నీటి లీకేజీని అరికట్టాలని కోరుచున్నారు . "అధికారులు నీటితో ఆటలాడుతారా" లేదంటే నీటి లీకేజీని ఆపుతారా వేచి చూడాలి.

# విద్యుత్ స్తంభానికి పగుళ్లు,
## భయబ్రాంతులకు గురవుతున్న ప్రజలు



పెనుమంట్ర, మార్చి-03, ప్రభాతవార్త: మండలంలోని పాలమూరు అంబేద్కర్ నగర్ లోని 07వ వార్డు వడ్లమూడి ప్రభాకర రావు ఇంటి వద్ద గల విద్యుత్ స్థంభం పగుళ్లు వచ్చి బీటలు శిథిలావస్థకు చేరుకుంది. దీంతో ఏ క్షణాన ప్రమాదం జరుగుతుందోనని చుట్టు ప్రక్కల జనం భయభ్రాంతులకు గురవుతున్నారు. కొత్త విద్యుత్ స్తంభం వేయాలని విద్యుత్ శాఖ ఏఈ కి ఫోన్ ద్వారా సమస్యను తెలిపిన, ఏ విధమైన చర్యలు ఇంతవరకు తీసుకోలేదని స్థానిక దళిత నాయకులు ఆరోపిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి కొత్త స్తంభం ఏర్పాటు చేసి, సమస్యను సరిదిద్దాలని ప్రజలు కోరుతున్నారు.

## ఇంటర్ మీడియేట్ పరీక్ష కేంద్రాన్ని పరిశీలించిన ఐటిడిఏ పీఓ రాములు నాయక్



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: ఐ. టి. డి. ఏ., కె. ఆర్. పురం ప్రాజెక్ట్ ఆఫీసర్ కె. రాములు నాయక్ సోమవారం బుట్టాయిగూడెం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో జరుగుచున్న ఇంటర్ రెండవ సంవత్సర పరీక్షా కేంద్రాన్ని పరిశీలించారు. అదేవిధంగా పోస్ట్ మెట్రిక్ కాలేజీ హాస్టల్ (బాలికలు), సందర్శించారు.

# పాతపాడు పంచాయతీలో అధ్వానంగా మారిన చెత్త నుండి సంపద తయారీ కేంద్రం

మొగల్తూరు మార్చి 3 ప్రభాతవార్త. మొగల్తూరు మండలం పాతపాడు పంచాయతీ పరిధిలో ఉన్న చెత్త నుండి సంపద తయారీ కేంద్రం అధ్వానంగా తయారయింది చెత్త నుండి సంపద తయారీ కేంద్రం గత ప్రభుత్వంలో నిర్మించిన కేంద్రాలు ప్రభుత్వ మారడంతో నిరుపయోగంగా ఉన్నాయని సోమవారం దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతి అధికారులతో మాట్లాడి తడి చెత్త పొడి చెత్త కేంద్రమును మరమ్మతు లు చేయించి గ్రామపంచాయతీకి ప్రత్యేకంగా డంపింగ్ యార్డ్ కేటాయించాలని ప్రజలు స్థానికులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు



## మొక్కజొన్న పరిశ్రమల యజమానుల నిర్లక్ష్యంతో ఆగని ప్రమాదాలు....

లింగపాలెం మార్చ్3 ప్రభాతవార్త... చింతలపూడి నియోజకవర్గ వ్యాప్తంగా మొక్కజొన్న కంపెనీల నిర్వహణపై పలువురు విమర్శలు వెల్లుబుచ్చుతున్నారు. మొక్కజొన్న పరిశ్రమలు కనీసం రక్షణ చర్యలు కూడా తీసుకోకుండా కార్మికుల ప్రాణాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరిశ్రమలు ఉండవలసిన నియమ నిబంధనలు ఎవరు అమలు చేయడం లేదని ఇంత జరుగుతున్నా ఉన్నత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని అధికారులపై అసహనం వ్యక్తం చేస్తున్నారు. గడచిన పది రోజుల్లోనే మొక్కజొన్న కంపెనీ లో పనిచేస్తున్న ఇద్దరు కార్మికులు ప్రమాదవశాత్తు మృత్యువాత పడ్డారు ఇంత జరుగుతున్న ఉన్నత అధికారులు కంపెనీలు పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని కొందరు నాయకులు ప్రజలు బహాటంగా



విమర్శిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత అధికారులు ఏ ఒక్క అధికారి కూడా ఇప్పటివరకు కంపెనీ యాజమాన్యంపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని ప్రజలు బాహతంగా విమర్శలు గుర్పిస్తున్నారు.

# ఆలమూరు రోడ్డులో బోర్ పెన్సింగ్ ,రైతుల ఇబ్బందులు


పెనుమంట్ర-ప్రభాతవార్త :మండలంలోని ఆలమూరు ఆయకట్టు పరిధిలో ఉన్న వ్యవసాయ భూముల్లో ఐ.ఎం.సి. ఆయిల్ కంపెనీ బోర్ చుట్టూ వేసిన పెన్సింగ్ వల్ల ఇబ్బందిగా ఉందని స్థానిక రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలో గతంలో ఐఎంసీ ఇన్ఫ్రాస్ట్రచర్ కంపెనీ నెలకొల్పిన ఆయిల్ బోర్ చూట్టూ ఫెన్సింగ్ వేయుట వలన రైతులకు చెందిన సుమారు మూడు వందల ఎకరాల వ్యవసాయం భూములకు పనుల నిమిత్తం రాక పోకలకు దారి లేకుండా పోతుందని అన్నారు. సోమవారం ఆయిల్ కంపెనీ వారిని రైతులు అందరూ అడిగితే మాకు పెనుమంట్ర మండల సర్వేయర్ ఈరకంగా రీ పోర్ట్ ఇచ్చారని, ఆ ప్రకారం మేము వెళ్తామని, రైతులు దారి సంగతి మాకు తెలియదు అన్నారని అన్నారు. ఆలమూరు ఆయిల్ బోర్ ప్రాంతంలో రైతులు అందరూ దిక్కు తోచని స్థితిలో ఉన్నారని, కావున ఆలమూరు గ్రామ విఆర్ఓ, సర్వేయర్ లతో తగిన చర్యలకు మండల తహసీల్దార్ ఆదేశించాలని వారు కోరారు. ఈ ప్రాంతంలో పూర్వం నుండి ఉన్న దారిని ఆయిల్ కంపెనీ పెన్సింగ్ తో మూయడం న్యాయం కాదని రైతు ప్రతినిధులు



గుడి మెట్ల శివ శంకర రెడ్డి, కొవ్వూరి బాస్కరరెడ్డి, చెల్లూరి ఆదిమూర్తి తదితరులు ఒక ప్రకటనలో వాపోయారు.

# ఎం ఎస్ ఎం ఈ సర్వే వెంటనే పూర్తిచేయాలి
## జె.సి. రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం మార్చి 3 ప్రభాతవార్త :ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరగా పూర్తి చేయుటకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారులు అధికారులకు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు.సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ఎం ఎస్ ఎం ఈ సర్వే లో భాగంగా భీమవరం బస్టాండ్ 20 వార్డు మసీదు రోడ్డు గ్యాస్ ట్రేడింగ్ షాపు, కిరాణా జనరల్ స్టోర్స్, టైలరింగ్ షాపులను సంబంధిత శాఖల అధికారులతో కలిసి సందర్శించి ఎం ఎస్ ఎం ఈ నమోదుపై ఆరా తీశారు. ఎం ఎస్ ఎం ఈ సర్వే త్వరగా పూర్తి చేయుటకు చిన్న, మధ్య తరహా పరిశ్రమల వ్యాపారస్తులు సిబ్బందికి సహకరించాలని కోరారు. ఏపీ ఎం ఎస్ ఎం ఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ సహకారంతో రాష్ట్ర పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా గ్రామ వార్డు సచివాలయం సిబ్బంది నిర్వహిస్తున్న ఎం ఎస్ ఎం ఈ సర్వేకు జిల్లాలోని అందరూ చిన్న, మధ్య తరహా వ్యాపారస్తులు తమ వద్ద ఉన్న పాన్ కార్డు, ఆధార్ కార్డు, జిఎస్టి, పవర్ బిల్లుతో ఎం ఎస్ ఎం ఈ సర్వే నమోదు చేయుటకు



వచ్చిన గ్రామ వార్డు సచివాలయం సిబ్బందికి పూర్తి సహాయ సహకారాలు అందించి సర్వే త్వరగా పూర్తి అయ్యేటట్లు సహకరించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి కోరారు. సంబంధిత శాఖల అధికారులు సర్వే త్వరగా పూర్తి అయ్యేటట్లు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, మున్సిపల్ కమిషనర్ రామచంద్రారెడ్డి, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వెంకటేశ్వరరావు, ఐ పీ ఓ జె వి సి శ్రీపతిరావు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# టిడిపి ఎస్సి సెల్ అధ్యక్షుడు శ్రీనివాస్ ను పరామర్శించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: ఇటీవల బై -పాస్ సర్జరీ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న మండల తెదేపా ఎస్ సి సెల్ అధ్యక్షులు గొల్ల మండల శ్రీనివాసరావును చింతలపూడి శాసన సభ్యులు సొంగా రోషన్ కుమార్ పరామర్శించారు. ఆదివారం ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రత్యేకంగా జంగారెడ్డిగూడెం రూరల్ మండలం అక్కంపేట లోని శ్రీనివాసరావు గృహానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ధైర్యం గా ఉండాలని మీ వంటి సీనియర్ కార్యకర్తలను పార్టీ ఆదు కుంటుందని హామీ ఇచ్చారు. శ్రీనివాస్ సతీమణి ఇతర కుటుంబ సభ్యులకు మేమున్నాం అని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే తో పాటు సీనియర్ నాయకులు జగ్గవరపు ముత్తారెడ్డి,రాష్ట్ర పార్టీ అధికార ప్రతినిధి దాసరి శేషు,రూరల్ పార్టీ అధ్యక్షుడు సాయిల సత్య నారాయణ, పట్టణ అధ్యక్షుడు రావూరి కృష్ణ మరియు రాజాన పండు, బొబ్బర పాల్, కొండ్రెడ్డి కిషోర్,ఎం పి గౌడ్, మారిశెట్టి సత్యనారాయణ పారేపల్లి నరసింహమూర్తి అక్కంపేట తెలుగుదేశం పార్టీ గ్రామ పార్టీ అధ్యక్షులు తారిపరెడ్డి రామకృష్ణ నీటి సంఘం అధ్యక్షులు ఆకుల సుబ్రహ్మణ్యం మాజీ సర్పంచ్ గంధం గోపాలకృష్ణ లాగు ప్రకాష్ దాని గడప నరేష్ జొన్నకూటి శ్రీనివాస్ మండల ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు వున్నారు.

# వీరేశ్వర స్వామి వారి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే రోషన్ కుమార్

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: మండలంలోని తాడువాయిలో గల శ్రీ భద్రకాళి సమేత వీరేశ్వర స్వామి వారి దేవాలయం అభివృద్ధికి సౌకర్యాల కల్పనకు సహకరిస్తానని చింతలపూడి ఎమ్మెల్యే సోంగా రోషన్ కుమార్ అన్నారు. ఆయన ఆదివారం శ్రీ వీరేశ్వర స్వామి దేవాలయము సందర్శించారు. ఆయనకు ఉత్సవ కమిటీ చైర్మన్ ఉప్పునూతల పుల్లారావు, పాపోలు వెంకట శ్రీనివాస్ ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు అనంతరం ఎమ్మెల్యే రోషన్ కుమార్ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజ అనంతరం ఆలయ మండపంలో అర్చకులు ఎమ్మెల్యేకు మహదాశర్వచనం నిర్వహించి,ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు డాక్టర్ దాసరి శేషు,పరిమి సత్తిపండు, ఎస్ ఎస్ ఇస్మాయిల్, కొడవటి సత్తిరాజు, సాయిల సత్యనారాయణ,జగ్గవరపు ముత్తారెడ్డి, తదితరులు ఉన్నారు.

# సిపిఐ నేతను పరామర్శించిన సిపిఐ నాయకులు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: స్థానిక ఇంద్రజిత్తు గుప్తా నగర్లో నివాసం ఉంటు గత కొంతకాలంగా అనారోగ్యంతో ఉన్న సిపిఐ సీనియర్ నాయకుడు పోతన అప్పారావు నివాసానికి వెళ్లి న పోతన అప్పారావు సన్నిహితులు సిపిఐ నాయకుడు టీవీఎస్ రాజు సిపిఐ సానుభూతిపరుడు సబ్బి రమేష్ అప్పారావుని పరామర్శించి ఆయన ఆరోగ్యం గురించి తెలుసుకుని జంగారెడ్డిగూడెం ఏరియా పార్టీ కార్యదర్శిగా సుదీర్ఘకాలం సేవలందించిన ఆయన తొందరలోనే పూర్తి ఆరోగ్య వంతునిగా పార్టీ శ్రేణులతో సన్నిహితులతో తిరిగి మళ్లీ యధావిధిగా కార్యకలాపాలను కొనసాగిస్తా రని సిపిఐ నాయకులు టీవీఎస్ రోజు ఆశాభావం వ్యక్తం చేశారు.

# వ్యాపారస్తులతో సమావేశామైన ఎక్సైజ్ అధికారులు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: డిప్యూటీ కమిషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ ఏలూరు మరియు డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ ఏలూరు జిల్లా ఆదేశాల మేరకు నవోదయం 2. 0 లో భాగంగా అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఏలూరు వారు జంగారెడ్డిగూడెం ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్లో జంగారెడ్డిగూడెం సర్కిల్ పరిధిలో గల బెల్లం వ్యాపారులతో సమావేశం నిర్వహించారు. వ్యాపారులకు నాటు సారా తయారుదారులకు బెల్లం సరఫరా చేయకూడదని అలా సరఫరా చేసినట్లయితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. సమావేశంలో ఎక్సైజ్ ఇన్స్పెక్టర్, జంగారెడ్డిగూడెం ,కె శ్రీను బాబు, ఎస్సై ఎస్ ఎన్ ఎస్ సుబ్రహ్మణ్యం, సిబ్బంది పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ పట్టబద్రుల తీర్పుకు లెక్కింపు

- మొత్తం 17 రౌండ్లు
- ఏలూరు సిఆర్ రెడ్డి ఇంజనీరింగ్ కాలేజీలో ప్రశాంత వాతావరణంలో కొనసాగుతున్న ఉమ్మడి ఉభయగోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్
- స్ట్రాంగ్ రూములను ఓపెన్ చేసి కౌంటింగ్ కేంద్రం వద్దకు బ్యాలెట్ బాక్సులు తరలింపు
- మూడు షిఫ్టుల్లో ఓట్లు లెక్కిస్తున్న 700 మంది సిబ్బంది
- 28 టేబుల్స్ ఏర్పాటు - 17 రౌండ్ ల్లో తేలనున్న ఫలితం...
- కౌంటింగ్ కోసం పటిష్ట బందోబస్తు ఏర్పాటు.









పశ్చిమగోదావరి, ఏలూరు
వార్త

## ఆదివాసీల అభివృద్ధి కొరకు అసెంబ్లీ సాక్షిగా గొంతుఎత్తిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు

జంగారెడ్డిగూడెం, ప్రభాత వార్త: అసెంబ్లీ సమావేశంలో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ఆది వాసుల తరపున అసెంబ్లీలో వారికి గత ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు సరి చేస్తూ, మన ఎన్డీఏ కూటమి ప్రభుత్వంలో గిరిజనులను ఆదుకోవాలని కోరారు. పోలవరం నియోజకవర్గం అభివృద్ధిలో కృషి చేయాలని కోరారు. జీవో నెంబర్ 3 ని గతంలో సుప్రీంకోర్టు రద్దు చేసింది దీనివల్ల రాష్ట్ర ప్రభుత్వం ఉన్నటువంటి గిరిజన ఆందోళన చెందుతున్నారు. గత ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం వల్ల వ్యవహారి సరైన వాదనలు వినిపించలేదు ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం జీవో నెంబర్ త్రీ ని ఏమైనా చేయగలదా కచ్చితంగా G.O నెంబరు 3 ని అమలు చెయ్యాలి. వైఎస్ఆర్సిపి ప్రభుత్వం లో ఏజెన్సీ ప్రాంతంలో ఉండే ఐటీడీఏ లను సంబంధించి ట్రైబల్ సప్లై నిధులు సరిగ్గా కేటాయించలేదు ఐటీడీఏలో వైటిసి సంస్థలు సంబంధించి గత ప్రభుత్వంలో గిరిజన నిరుద్యోగ యువత వైటిసి ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించలేకపోయింది. ఎన్ డి ఎ కూటమి ప్రభుత్వం దీనిపై ఏమి తీసుకుంటుందో తెలపగలరు. కచ్చితంగా ట్రైబల్స్ సప్లై నిధులు కేటాయించగలరు. ప్లైన్ ఏరియాలో ఉన్నటువంటి



అనేక గిరిజనులు ఉన్నటువంటి వారి గిరిజనులు ఉండే హక్కు కోల్పోతున్నారు. వారిని ఏజెన్సీ కలుపుటకు మన ప్రభుత్వం ఏ విధమైన చర్యలు తీసుకుంటుంది. సంబంధిత ఐటీడీఏ లో చేర్చి వారికి చేయూత అందించాలి.

## నరసాపురానికి ఎక్కువ నిధులు కేటాయించండి.... ఎమ్మెల్యే నాయకర్

**ప్రభాతవార్త నరసాపురం :**
రాబోయే 20 27 గోదావరి పుష్కరాల్లో నరసాపురం నియోజకవర్గానికి ఎక్కువ నిధులు కేటాయించాలని నర్సాపురం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అసెంబ్లీ వేదికగా విజ్ఞప్తి చేశారు.సోమవారం ఆయన మాట్లాడుతూ గోదావరి వరదలు వచ్చిన సమయాల్లో నరసాపురం పట్టణం మొత్తం మునిగిపోతుందని గుర్తు చేశారు. కనుక పుష్కరాల్లో భాగంగా అధిక నిధులు కేటాయించి నివారణ చర్యలు తీసుకోవాలని కోరారు.



# చేపట్టిన సర్వేలను సకాలంలో పూర్తి చేయాలి - కలెక్టర్ నాగరాణి

**భీమవరం మార్చి 3 ప్రభాతవార్త :**
జిల్లాలో చేపట్టిన వివిధ సర్వేలను సకాలంలో పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుని నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలను ఆదేశించారు.సోమవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి గ్రామ వార్డు సచివాలయల సిబ్బంది చేయుచున్న సర్వేలుపై గూగుల్ మీట్ ద్వారా మునిసిపల్ కమీషనర్లు, యంపిడిఓలతో పి-4 సర్వే, వర్క్ ఫ్రం హెూం సర్వే, తోలు కళాకారులు సర్వే, చైల్డ్ ఆధార్, బర్త్ సర్టిఫికెట్ వివరములను నమోదు, జియో ట్యాగింగ్ హౌస్ హెూల్డ్ రివెరిఫికేషన్ డెత్ మార్క్, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్, ఏపీ నాన్ రెసిడెంట్ మాడ్యూల్, ఎన్ పి సి ఐ ఇన్ యా లింకింగ్, తదితర అంశాలపై సమీక్షించి పలు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో జిల్లాలో చేపట్టిన సర్వేలను నిర్ణీత గడువులో పూర్తి చేయాలన్నారు. సర్వేలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నదని ఈ విషయం సంబంధిత అధికారులు గుర్తించుకుని వేగవంతంగా పూర్తి చేయాలన్నారు. "వర్క్ ఫ్రం హెూం సర్వే" స్వర్ణాంధ్ర ఏ2047 లో భాగంగా ఐటీ, గ్లోబల్ క్యాపబిలిటీ ఎకో సిస్టమ్- ఆంధ్రప్రదేశ్ లో వర్క్ ఫ్రం హెూ్ం అవకాశాలు కల్పించేందుకు 18 సంవత్సరాల నుండి 50 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన వారి వివరాలను సేకరించాలన్నారు. మునిసిపల్ కమీషనర్లు, యం. పి. డి. ఓ లు సచివాలయంలోని సిబ్బంది అందరితో వర్క్ ఫ్రం హెూం సర్వే వివరాలు అప్డేట్ చేయించాలన్నారు. వర్క్ ఫ్రం హెూం సర్వే లో ఐటి విభాగాల్లో పని చేయుటకు ఆశక్తి చూపిన వారికి ఐటి విభాగాల్లో శిక్షణ ఇచ్చుటకు గ్రామాల్లో అన్ని వసతులు ఉన్నవో లేదో తెలుసుకొనుటకు విలేజ్ ప్రొఫైల్ మాడ్యూల్ సచివాలయ సిబ్బంది ఎంప్లాయ్ మొబైల్ యాప్ లాగిన్లో ఇవ్వడం జరిగినదన్నారు. కావున మునిసిపల్ కమీషనర్లు, యం.పి.డి.ఓలు సచివాలయంలోని సిబ్బంది అందరితో విలేజ్ ప్రొఫైల్ ఖచ్చితమైన సర్వే వివరాలు అప్డేట్ చేయించాలని ఆదేశించారు. "తోలు కళాకారుల సర్వే" వార్డు వెల్ఫేర్ సిబ్బందితో మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు తోలు



కళాకారుల వివరాలను అప్డేట్ చేయించాలన్నారు. ఈ సర్వేను 10 రోజులలో పూర్తి చేయాలన్నారు. సర్వేలో ఏ ఒక్క తోలు కళాకారుడు మిస్ అవ్వడానికి వీల్లేదని ఆదేశించారు. "పీపుల్ సర్వేని సమర్థవంతంగా నిర్వహించాలి"జిల్లాను ప్రగతి పథంలో నడిపించి అందరి జీవితాల్లో వెలుగులు నింపాలనే ఉద్దేశ్యంతో చేపట్టిన పీపుల్ సర్వేని మార్చి ఎనిమిది నుండి మార్చి పూర్తి చేయాలన్నారు. పి-4 విధానం (పబ్లిక్ ప్రైవేట్ పీపుల్ పార్ట్నర్ షిప్) ద్వారా పేదలకు ఆర్థిక సాధికారత చేకూర్చడానికి జీవన ప్రమాణాలలో అట్టడుగు స్థాయిలో గల 20 శాతం మంది నిరుపేదలను గుర్తించడానికి నిర్వహించనున్న సర్వే అన్నారు. ప్రభుత్వ, ప్రయివేట్, ప్రజల భాగస్వామ్యంతో ప్రతి ఇల్లు పేదరికాన్ని అధిగమించి ఆర్థికంగా, సామాజికంగా బలోపేతం చేసే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం పి-4 పాలసీని అమలు చేస్తోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా పరిపుష్టంగా ఉన్న వారి సహకారంతో అట్టడగు స్థాయిలో ఉంటూ జీవించడానికి కనీస సౌకర్యాలు లేని వారి జీవన ప్రమాణాలు మెరుగుపరచడానికి పి4 విధానాన్ని అవలంభిస్తున్నదన్నారు. దారిద్ర్యరేఖకు దిగువనున్న వారిని గుర్తించడం కోసం రాష్ట్ర ప్రభుత్వం సూచించిన ప్రమాణాలను సర్వే చేపట్టి వివరాలను ఆన్ లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలని మున్సిపల్ కమిషనర్ లు, ఎంపిడిఓ లను ఆదేశించారు. మిస్సింగ్ పౌరుల గృహ డేటా ను బేస్ కు చేర్చడం వేగవంతం చేయాలన్నారు. జిల్లాలో వివిధ శాఖల నుండి 1,58,542 మిస్సింగ్ పౌరుల వివరాలను సెక్రటరీలు లాగిన్ లో ఇవ్వడం జరిగినది. ఇప్పటి వరకు కేవలం 1,13,489 చేసియున్నరన్నారు. కావున మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు మిస్సింగ్ పౌరులను హౌస్ హెూల్డ్ డేటాబేస్కు గ్రామ వార్డు సచివాలయ సిబ్బందితో యాడ్ చేయించాలని ఆదేశించారు. హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ లో సచివాలయ సిబ్బంది కొంతమంది వివరాలు తప్పుగా అప్డేట్ చేసియున్నారని, హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ తప్పుగా ట్యాగ్ చేసిన హౌస్ హెూల్డ్ డేటా తిరిగి సచివాలయ సిబ్బంది లాగిన్స్ లో ఇవ్వడం జరిగినదన్నారు. కావున అందరు యంపి డి ఓ లు & మున్సిపల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకోని సచివాలయ సిబ్బందితో హౌస్ హెూల్డ్ జియో ట్యాగింగ్ పూర్తి చేయించాలని ఆదేశించారు. జిల్లాలోని చైల్డ్ ఆధార్ మరియు బర్త్ సర్టిఫికెట్ వివరములను నమోదు చేయుటకు సచివాలయ సిబ్బంది ఎంప్లాయ్ మొబైల్ యాప్ లాగిన్ ఇవ్వడం జరిగినదన్నారు. నరసాపురం, తాడేపల్లిగూడెం, పెనుగొండ తక్కువ లక్ష్యసాధనలో ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. "జియో ట్యాగింగ్ హౌస్ హెూల్డ్ రివెరిఫికేషన్ డెత్ మార్క్" లో సచివాలయ సిబ్బంది డెత్ మార్క్ చేసిన పౌరుల వివరాలు పంచాయతీ కార్యదర్శి, వార్డు అడ్మిన్ సెక్రటరీ 10% డెత్ వివరాలు రివెరిఫికేషన్ చేయాలన్నారు. క్షేత్రస్థాయిలో యం పి డి ఓ లు మరియు మున్సిపల్ కమిషనర్లు 5% డెత్ వివరాలు రివెరిఫికేషన్ చేయాలన్నారు. రాష్ట్రంలో పశ్చిమ గోదావరి జిల్లా ప్రోగ్రెస్ చివరి స్థానం లో ఉన్నదని, జిల్లాలో తాడేపల్లిగూడెం, తాడేపల్లిగూడెం అర్బన్, పెనుగొండ, గణపవరం, ఆకివీడు మండలలో పూర్ ప్రోగ్రెస్లో వున్నాయని తెలిపారు. "ఎన్ పి సి ఐ ఇన్ యాక్టివ్ లింకేజ్" వివరాలను తప్పుగా అప్డేట్ చేసియున్నారు. కావున ఎన్పీసీఐ ఇనాక్టివ్ డేటా తిరిగి సచివాలయంలోని సిబ్బంది అందరి లాగిన్ లలో ఇవ్వడం జరిగినదన్నారు. కావున ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తగు చర్యలు తీసుకొని నూరు శాతం తప్పులు లేకుండా పూర్తి చేయించాలన్నారు. మొగల్తూర్, పోడూరు, భీమవరం, వీరవాసరం నరసాపురం అర్బన్ పూర్ ప్రోగ్రెస్లో ఉన్నాయన్నారు. "ఏపీ నాన్ రెసిడెంట్ మోడ్యుల్లి వివరాలు అప్డేట్ చేయించాలని ఆదేశించారు.ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు గ్రామ, వార్డు సచివాలయల సిబ్బంది అందరితో తగు చర్యలు తీసుకొని సర్వేలను త్వరితగతిన పూర్తి చేయించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.గూగుల్ మీట్ లో జిల్లా గ్రామ, వార్డు సచివాలయ అధికారి వై.దోసి రెడ్డి, మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## నాగిరెడ్డిగూడెం గ్రామంలో నాటు సారాయి స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడి



**చింతలపూడి... ప్రభాత వార్త :**
చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో గల చింతలపూడి మండలం నాగిరెడ్డిగూడెం గ్రామములో వాహన తనిఖీలు నిర్వహించు చుండగా ధర్మాజీగూడెం గ్రామము నకు చెందిన ఒక వ్యక్తి బజాజ్ పల్సర్ టూ వీలర్ మోటార్ సైకిల్ వాహనము పై కచ్చా రాటాలు రాజు అను వ్యక్తి వద్ద నుండి (2) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకుని , విచారణ చేయగా అతను ఇచ్చిన సమాచారము మేరకు నాగిరెడ్డి గూడెం గ్రామములో వడిత్య బోడి అను మహిళ వద్ద (2) లీటర్లు నాటు సారయిను స్వాధీన పరచుకుని , వారిరువురు పై కేసు నమోదు చేయడమైనది ఈ దాడులలో స్థానిక చింతలపూడి ఎక్సైజ్ ఎస్.ఐ.లు ఆర్.వి.ఎల్.నరసింహా రావు, అబ్దుల్ ఖలీల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు అని ఎక్సైజ్ సి.ఐ. పి.అశోక్ తెలిపినారు!

## మాజీ స్పీకర్ జిఎంసి బాలయోగి వర్ధంతి వేడుకలు

**చింతలపూడి... ప్రభాత వార్త :**
చింతలపూడి నగర పంచాయతీ ప్రధాన కార్యదర్శి బోడా నాగభూషణం, చింతలపూడి నియోజకవర్గ నాయకులు డా.మారుమూడి థామస్ మాట్లాడుతూ బాలయోగి ఐ.పోలవరం మండలం ఎదుర్లంక గ్రామంలో దళిత కుటుంబంలో జన్మించారనీ,ఈయన పేద కుటుంబంలో పుట్టి, ఉన్నత చదువులు చదువుకొని తొలి దళిత లోకె సభ స్పీకర్ గా,1998 మార్చి 24న ప్రమాణ స్వీకారం చేశారని అన్నారు. ఈయన పార్లమెంట్ సభ్యుడిగా కాకుండా శాసనసభ్యుడిగా కుడా, ఉన్నత పదవిని అధిరోహించారని అన్నారు. ఐటిడిపి చింతలపూడి నియోజకవర్గ అధ్యక్షులు బోడ అనీష్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో 38వ స్పీకర్గా 24 పార్టీల సంకీర్ణ ప్రభుత్వ పక్షంలో సభ నిర్వహణ ప్రతిక్షణం సాంప్రదాయాలు క్షుణ్ణంగా గ్రహించి అన్ని పక్షాల ప్రశంసలను బాలయోగి అందుకున్నారని ,తెలుగుదేశం పార్టీ దళితులకు



పెద్దపీట వేస్తుందనలో సందేహం లేదని, దళితులందరూ ఆయన చూపిన బాటలో నడిచి అభివృద్ధి చెందాలని అనీష్ ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో టౌన్ టిడిపి ఎస్సీ సెల్ కార్యదర్శి బోడా సాగర్, పీక నాగేంద్ర, కందికొండ రాజు, సరిపల్లి రాజేష్ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అవరోధాలు, సిడిపిఓ ఏ కృష్ణకుమారి

**పెనుమంట్ర, మార్చి-03, ప్రభాతవార్త:**
బాల్యవివాహాలు సమాజ అభివృద్ధికి అవరోధాలనీ ఐసిడిఎస్ పెనుమంట్ర సీడీపీఓ ఏ కృష్ణకుమారి అన్నారు. సోమవారం మండల కేంద్రం పెనుమంట్ర తాసిల్దార్ కార్యాలయం నుంచి బ్రాహ్మణ చెరువు సెంటర్ వరకు ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాలులో భాగంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ర్యాలీనీ ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ బాల్యవివాహాలు నిషేధించాలని అన్నారు. బాలికలకు 18 సం.లు, బాలురకు 21 సం.లు పూర్తి అయ్యేవరకు వివాహం చేయకూడదని



అన్నారు. చిన్న వయసులోనే వివాహాలు చేయడంవలన పిల్లల మానసిక, శారీరక అభివృద్ధి కుంటుపడుతుందని అన్నారు. బాల్యవివాహాలు ప్రోత్సహించిన వారికి, వివాహంలో పాల్గొన్నవారికి కఠిన శిక్షలు విధించడం జరుగుతుందని తెలిపారు. ఆడపిల్లలను రక్షించాలి, ఆడపిల్లలను చదివించాలన్నారు. సమాజంలో అన్నిరంగాల్లో మహిళలు అభివృద్ధి చెందినపుడే సమాజం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ ఎలియమ్మ, సూపర్వైజర్ లు జి ఎం ఎస్ కె లు, అంగన్వాడీ కార్యకర్తలు, వైద్య, ఆరోగ్య సిబ్బంది డ్వాక్రా ఎ.పి.ఎం, వి.వో.ఏ లు, పాల్గొన్నారు.

## ముగిసిన జాతర, పుట్టింటి నుండి అత్తారింటికి వెళ్లిన శ్రీ పోలేరమ్మ

పెనుమంట్ర, మార్చి-03, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామ దేవత శ్రీ పోలేరమ్మ తల్లి జాతరలో భాగంగా ఆఖరి రోజు అయిన మూడవ రోజు సోమవారం ఉదయం అమ్మవారిని పుట్టింటి నుండి అత్తింటికి ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా భారీ బాణ సంచా కాల్పులతో కావడి, మొక్కుబడులుతో అమ్మవారి ని అత్తారింటికి అంగరంగ వైభవం పంపారు. అనాదిగా వస్తున్నా ఆచారం ప్రకారం అమ్మవారు వెళ్లిన వెంటనే ఇక్కడ గుడి తొలగింపు సాంప్రదాయం. అమ్మవారు అత్తారింటికి దగ్గర పెద్ద



ఎత్తున మొక్కుబడులు చెల్లిచుకొంటారు.

# దిగమర్రు పంట కాలువ పనులు ప్రారంభం

**పాలకొల్లు ప్రభాతవార్త:**
గత ఐదేళ్లుగా సాగునీటి అవస్థలు అనుభవిస్తున్నాం. నేడు మంత్రి రామానాయుడు నిధులు మంజూరు చేయడంతో మా బాధలు తీరనున్నాయి. రూ 15 . 75 లక్షలతో దిగమర్రు పంట కాలువ పై చిట్టవరం, చీమలకోడు ఆయకట్టు ఛానల్ ప్రక్షాళన పనులు మొదలు. పాలకొల్లు మండలంలో దిగమర్రు పంటకాలుపై చిట్టవరం, చీమలకోడు ఆయకట్టు ఛానల్ ప్రక్షాళన పనులు సోమవారం మొదలయ్యాయి. మంత్రి నిమ్మల రామానాయుడు రూ. 15.75 లక్షలు నిధులు మంజూరు చేయడంతో ఈ పనులను పాలకొల్లు డిస్ట్రిబ్యూటర్ కమిటీ అధ్యక్షుడు పెనుమత్స రామభద్రరాజు, దిగమర్రు సాగు నీటి సంఘ అధ్యక్షులు మాతా రత్నరాజు, టిడిపి పాలకొల్లు మండల పార్టీ అధ్యక్షుడు కోడి విజయభాస్కర్, జన సేన కన్వీనర్ బోనం చిన్నబాబు, సర్పంచ్ కౌరు భాస్కర్ బాబు, పాముల రజిని కుమార్, రామకోటి(dc ఉపాధ్యక్షులు), కౌరు మురళి ,నెక్కంటి ఆదినారాయణ, తమ్మినీడి చంద్రశేఖర్, కేతరాజు ,పులపర్తి రాఘవులు ( మల్లవరం) పరువు సత్యనారాయణ( నీటి సంఘం ఉపాధ్యక్షులు ) సాగసత్యనారాయణ కొబ్బరి కాయ కొట్టి పూజ జరిపి ప్రారంభించారు. ఇరిగేషన్ శాఖ పాలకొల్లు ఏఈ సెక్షన్ పరివేక్షణలో దిగమర్రు సాగునీటి సంఘ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పనులు నరసాపురం రోడ్డు అయ్యప్ప స్వామి ఆలయ సమీప ప్రాంతం నుంచి కాలువ శివారు వరకు సుమారు పది కిలోమీటర్ల పొడవునా జరగనున్నాయి. సుమారు 4000 ఎకరాల ఆయకట్టు ఆధారపడిన ఈ కాలువ గత ఐదేళ్లుగా పూడిక దశకు చేరుకుంది. మట్టి, చెత్తాచెదారం, వృక్షాలతో నిండిపోయింది. గత ప్రభుత్వం ఐదేళ్లుగా కనీస నిర్వహణను పట్టించుకోకపోవడంతో నీటిపారుదల నోచుకోక రైతులు సాగునీటి అవస్థలు అనుభవించారు. తాగునీటి ఇబ్బందులు ఎదురయ్యాయి. రైతాంగం సార్వ, దాళ్వా సాగులో



నష్టాన్ని చూశారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మంత్రి రామానాయుడు ను రైతులు కలిసి తమ ఆవేదన వెల్లబుచ్చారు. దీనిపై స్పందించిన మంత్రి రామానాయుడు నిధులు మంజూరు చేశారు. ఈ పనులను , సాగునీటి సంఘాల ప్రతినిధులు, రైతులు పర్యవేక్షిస్తున్నారు. పనులు జరగడం పట్ల రైతాంగం హర్షం వ్యక్తం చేస్తుంది.

## ఐపిఎస్ సునీల్ కుమార్ సస్పెండ్ ను వెత్తి వేయాలని ధర్నా

**భీమవరం మార్చి 3 ప్రభాతవార్త :**
దళిత ఐపిఎస్ అధికారి సునీల్ కుమార్ పై కుట్ర పూరితంగా కక్ష కట్టి సస్పెండ్ చేయడాన్ని ఖండిస్తున్నామని దళిత జెఏసి సంఘాల సభ్యులు అన్నారు. సోమవారం భీమవరం అంబేద్కర్ సెంటర్ దళిత జెఏసి ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు. కూటమి ప్రభుత్వం కుట్ర పూరితంగా ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా సస్పెండ్ చేయడం దారుణమని దళిత జేఏసి నాయకులు బండి మధు, గంటా సుందర్ కుమార్, కోనా జోసెఫ్, కేసి రాజు అన్నారు. దళిత నాయకులు విమానాలు ఎక్కకూడదా .. ఎక్కితే సస్పెండ్ చేస్తారా అని ప్రశ్నించారు. విల్లింగ్ ఇచ్చిన రెండు రోజున సస్పెండ్ చేయడం దళిత జాతిని అవమానించినట్లేనని, రాబోయే రోజుల్లో ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. దళిత ఐపిఎస్ సునీల్ కుమార్ ని సస్పెండ్ ను వెత్తివేసి వెంటనే పోస్టింగ్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.




కార్యక్రమంలో అలురి చిన్నారావు, ఈది రవికుమార్, బేతల కమలకర్, దర్మద, జి సందీప్, బి నాగరాజు, కెవి రత్నం, వై జోసెఫ్, బొంగ ఆదాము, పిల్మి శేఖర్, జి బాల యేసు, ఏం పీటర్ పాల్, ఏం బెంజిమెన్, ఎండి శామ్యూల్, ఏం ఏసు రత్నం, వి ప్రశాంత్, రవి తదితరులు పాల్గొన్నారు.

# కాళీపట్నం పడమర పంచాయతీలో

## భారీ గోతులుగా మారిన ప్రధాన రహదారి

మొగల్తూరు మార్చి 3 ప్రభాతవార్త. మొగల్తూరు మండలం కాళీపట్నం పడమర పంచాయతీలో అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద సమీపంలో ఉన్న ప్రధాన రహదారి గోతులుగా మారింది ఈ రహదారి పశ్చిమగోదావరి జిల్లా కృష్ణాజిల్లా లను కలుపుతూ ఉన్న ప్రధాన రహదారి ఈ ఈ మార్గాన్ని అనుసరించి ఫ్యాక్టరీలు ఆక్వా చెరువులు సాగు చేస్తున్నారు ఈ రహదారి రెండు జిల్లాలను కలుపుతున్న ప్రధాన రహదారి కావడంతో రహదారి కావడంతో భారీ



వాహనాలు వెళ్లడంతో రోడ్డు శిథిలమై భారీ గోతులుగా పడుతున్నాయని ఈ ప్రధాన రహదారి కాళీపట్నం చిన్న గొల్లవపాలెం పెద్ద గొల్లపాలెం పడతదిక పోడు పెద్ద సందాల చిన్న సందాల దోమల గొంది ఉర్ల గొంది తిప్ప మొదలగు పలు గ్రామాలను కలుపుతూ ఉన్న ప్రధాన రహదారి కావడంతో సోమవారం దీనిని వెంటనే ప్రభుత్వం స్పందించి ఉన్నతాధికారులతో మాట్లాడి ప్రధాన రహదారి మరమ్మతులు చేయించవలసిందిగా స్థానికులు ప్రజలు ఆక్వారైతులు వాహనదారులు పాదచారులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు

## యువతి అదృశ్యం పై కేసు నమోదు

**అత్తిలి – మార్చి 3 ( ప్రభాత వార్త ):** అత్తిలి మండలం కంచుమర్రు గ్రామానికి చెందిన 19 ఏళ్ళ ఒక యువతి అదృశ్యమైనట్లు వచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు అత్తిలి ఎస్ ఐ పి ప్రేమరాజు తెలిపారు. ఈడూరు గ్రామానికి చెందిన నేలపాటి మణి తన రెండో కుమార్తెగా అదృశ్యమైనట్లు పిర్యాదు చేసింది. ఆ యువతి కొంతకాలంగా కంచుమర్రు గ్రామానికి చెందిన ఒక యువకునితో ఫోన్ లో సంభాషిస్తోందని కుటుంబసభ్యులు పిర్యాదుచేసినట్లు తెలిపారు . దీనిపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్ ఐ తెలిపారు.

